ప్రజాశక్తి

శుక్రవారం 2 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఆరేళ్లుగా అదిగో.. ఇదిగో...!

- సొసైటీల్లో కొనసాగుతున్న నామినేటెడ్ కమిటీలు
- ఎన్నికల నిర్వహణను పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సహకార సంఘాలకు ఆరేళ్లుగా ఎన్నికలు జరగడంలేదు. 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించింది. అప్పట్లో మెజార్టీ సంఘాలను టిడిపి కైవసం చేసుకోవడంతో డిసిసిబిని ఆపార్టీ దక్కించుకుంది. 2017లో డిసిసిబి పదవీకాలం ముగిసినా అప్పట్లో టిడిపి ప్రభుత్వం ఎన్నికలు 2లో

నేడు రైతులకు ట్రాక్టర్ల పంపిణీ

- పచ్చజెండా ఊపనున్న సిఎం జగన్
- 40 శాతం సబ్సిడీతో 8 జిల్లాల వారికి అందచేత
- గుంటూరు వ్యవసాయ కమిషనరేట్‌లో ఏర్పాట్లు

2లో

రెజ్లర్ల పోరాటానికి విస్తృత మద్దతు

- జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల నిరసనలు
- బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషన్ అరెస్టుకు డిమాండ్

5లో

ఉమెన్ టి20 క్రికెట్ లీగ్‌లో మంగళగిరి అమ్మాయి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 4-11 తేదీల్లో విజయనగరంలో నిర్వహించే ఉమెన్ టి20 క్రికెట్ లీగ్‌లో బెజవాడ బ్లేజర్స్ జట్టుకు మంగళగిరికి కడియం వాసవి అఖిలపావని ఎంపికయ్యారు. సీజన్-2లో భాగంగా నిర్వహించే లీగ్‌లో విజయనగరం రాయల్స్, బెజవాడ బ్లేజర్స్, రాయలసీమ క్వీన్స్, వైజాగ్ డాల్ఫిన్స్ జట్లు తలపడనున్నాయి. బెజవాడ 2లో

6 వ వర్ధంతి నివాళులు

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత,
తెలంగాణ సాయుధ పోరాట యోధులకు సహకరించిన ధీశాలి,
పుచ్చలపల్లి సుందరయ్య ఆశవాహన్ని పుణికిపుచ్చుకున్న వామపక్ష ఉద్యమ మహానేత,
యువజన మరియు వయోజనుల విద్యావ్యాప్తికి కృషి చేసిన మహనీయులు
స్వర్గీయ ఈడ్పుగంటి అప్పారావు మాస్టారు గారికి
ఆరవ వర్ధంతి సందర్భంగా అరుణాంజలి ఘటిస్తూ....

కా॥ ఈడ్పుగంటి అప్పారావు మాస్టారు
యు.టి.ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు
మరణం : 02-06-2017

భార్య : ఈడ్పుగంటి మరియ మాణిక్యం
మరియు కుటుంబ సభ్యులు
పెదవడ్లపూడి - మంగళగిరి మండలం.

సంస్మరణ సభ

యెండ్రెడ్డి చిన రామిరెడ్డి, పుతుంబాక వెంకటపతి గారి సహచర్యంలో సిపిఎం సానుభూతిపరునిగా సమాజ సేవలో ముందువరుసలో వుంటూ, 1999 నుండి 1995 సం॥ వరకు ఫిరంగిపురం గ్రామసర్పంచ్‌గా, 1982లో పాలసొసైటీ ప్రెసిడెంట్‌గా, 1996-1999 వరకు నీటిసంఘాల అధ్యక్షులుగా ప్రజాసేవలో వుంటూ... అనునిత్యం ప్రజలకు అందుబాటులో వున్న కీ॥శే॥ బొడపాటి వెంకటేశ్వరరెడ్డి గారి సంస్మరణ సభ కామ్రేడ్ పుతుంబాక భారతి గారి అధ్యక్షతన 2-6-2023 శుక్రవారంనాడు ఫిరంగిపురంలోని శ్రీ సాయిబాబా కళ్యాణమండపం నందు జరుగుతుంది.

కీ॥శే॥ బొడపాటి వెంకటేశ్వరరెడ్డి గారు
మాజీ సర్పంచ్, ఫిరంగిపురం (1988-1995)
జననం : 1929 మరణం : 19-5-2023

కుమారులు - కోడళ్ళు
బొడపాటి అంజిరెడ్డి - ధనలక్ష్మి
బొడపాటి బొల్లారెడ్డి - సుజాత
బొడపాటి కోటిరెడ్డి - రత్నకుమారి

కుమార్తె - అల్లుడు
యెండ్రెడ్డి కామేశ్వరి - సాంబిరెడ్డి

మనవళ్ళు - మనవరాళ్ళు
బొడపాటి మణికాంత్ రెడ్డి - కావ్య
బొడపాటి శ్రీకాంత్‌రెడ్డి
బొడపాటి హర్షవర్ధన్‌రెడ్డి

మనవళ్ళు - మనవరాళ్ళు
బొడపాటి జ్యోతిరెడ్డి -నందిపాటి వెంకటరెడ్డి
బొడపాటి గీతారెడ్డి-దొండేటి విజయ్‌మోహన్‌రెడ్డి
బొడపాటి మౌనిక - పిడపర్తి వివేక్ ఆనంద్ రెడ్డి

దుగ్గిరాల వద్ద తాగునీటిని విడుదల చేస్తున్న చిత్రం

యుద్ధప్రాతిపదికన తాగునీటి విడుదల

ప్రజాశక్తి-దుగ్గిరాల

గుంటూరు పట్టణానికి యుద్ధ ప్రాతిపదికన తాగునీటిని విడుదల చేసినట్లు జల వనరుల శాఖ డి ఈ ఎన్ కె వి ప్రసాద్ తెలిపారు. గుంటూరు పట్టణానికి గత మూడు రోజుల నుండి తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి ఏర్పడటంతో జిల్లా కలెక్టర్ కోరిన మీదట గురువారం డెల్టా కాలువ తుంగభద్ర (మద్రాసు) కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. కొండవీటి వాగు నుండి గుంటూరు ఛానల్ ద్వారా ఈ నీటిని డెల్టా ప్రధాన కాలువ బకింగ్హామ్ కెనాల్కు మళ్ళించి దుగ్గిరాల పాతలా కుల వద్ద తుంగభద్ర కాలువకు విడుదల చేస్తున్నారు. సంగం జాగర్లమూడి వద్ద ఈ నీటిని ఫిల్టర్ చేసి గుంటూరు పట్టణానికి అందిస్తారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం మూడు జిల్లాల పరిధిలోని కాలువల మరమత్తుకు 8 కోట్ల 90 లక్షల రూపాయలు పనులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు. కొన్ని పనులకు టెండర్లు గెలిచారని మరికొన్ని ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు. డెల్టాకు సాగునీరు ప్రస్తుతానికి అవసరం లేదని రైతులు కోరిన వెంటనే విడుదల చేస్తామన్నారు.

మున్సిపల్ కమిషనర్ల బదిలీ

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో పలువురు మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బి శివారెడ్డిని మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా నియమించారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో పనిచేస్తున్న ఎం రామ్మోహన్ ను బదిలి చేశారు. మచిలీపట్నంలో ఉన్న కే. అనూషను తెనాలికి బదిలి చేశారు. పరిపాలన శాఖ మున్సిపల్ పరిపాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తున్న చిలకలూరిపేటకు, తెనాలి లో ఉన్న గోపాలరావు తాడేపల్లిగూడెంకు, కాకినాడ జిల్లా సామర్లకోట లో ఉన్న సి. ఎం. ఏ. నయూం ను పొన్నూరు కి, ఇక్కడ ఉన్న రాధ ను ఏలూరు డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కోరం లేక సర్వ సభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - తాడికొండ

అధికార పార్టీ ఎంపిపిపై సొంత పార్టీ ఎంపిటిసిలు కన్నెర్ర చేసి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టారు. గురువారం తాడికొండ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని ఎంపిపి తాళ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే, సభ నిర్వహించేందుకు సరిపడా కోరం లేక పోవడంతో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బిక్కి మహేష్‌బాబు సమావేశాన్ని వాయిదా వేశారు.తాడికొండ మండలంలోని వైసీపీలో ఇంత తతంగం జరుగుతున్న నియోజకవర్గ ఇన్ఛార్జ్ గా వచ్చిన కత్తెర సురేష్ కుమార్ నాయకుల మధ్య ఉన్న విభేదాలను సరిదిద్దటంలో విఫలమయ్యాంనే వ్యాఖ్యలు సొంత పార్టీ నాయకులే బహిరంగంగా చేస్తున్నారు.

వాలంటీర్ కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పురపాలక సంఘంలో 17వ సచివాలయంలో వార్డు వాలంటరీగా విధులను నిర్వహిస్తున్న కె. వెంకటేశ్‌కు గత నెల 22 వ తేదీ న రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో అతని కాలు, చెయ్యి విరగడంతో గుంటూరులోని నుహ హాస్పిటలలో చికిత్స పొందు తున్నాడు. ఔట్-డోర్, ఇన్-డోర్ మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, కమి షనరు కలిసి బుధవారం నుహ హాస్పిటల్ కు వెళ్లి అతన్ని పరా మర్శించారు. కమిషనర్ చేతుల మీదుగా రూ. 40,300ను వాలంటీర్‌కు అందజేశారు.

నేడు రైతులకు ట్రాక్టర్ల పంపిణీ

- పచ్చజెండా ఊపనున్న సిఎం జగన్
- 40 శాతం సబ్సిడీతో 8 జిల్లాల వారికి
- గుంటూరు వ్యవసాయ కమిషనరేట్‌లో ఏర్పాట్లు

చుట్టుగుంట వద్ద సభా వేదికనుపరిశీలిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా వరసగా రెండో ఏడాది ట్రాక్టర్లు, వరికోత యంత్రాలను శుక్రవారం సిఎం జగన్ గుంటూరులో రైతులకు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 వేల రైతు గ్రూపులకు ట్రాక్టర్లు , వరికోత యంత్రాలు పంపిణీ చేయనున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణా, ఎన్‌టిఆర్, పశ్చిమ గోదావరి, ప్రకాశం, ఏలూరు తదితర జిల్లాలకు చెందిన 793 గ్రూపులకు ట్రాక్టర్లు, 38 వరి కోత యంత్రాలను సిఎం జగన్ అందించనున్నారు. ఆర్ బి కే ల ద్వారా రైతుల గ్రూపులు ఏర్పాటు చేసి లబ్ధి దారులను ఎంపిక చేశారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు, సాధారణ వేలల్లో ఇతరులకు అద్దెకు ఇవ్వడం ద్వారా వచ్చే ఆదాయాన్ని మొత్తం విలువలో 50 శాతంగా ఉన్న రుణాలను చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో 52ట్రాక్టర్లు, రెండు హార్ వెస్టర్లు, పల్నాడు జిల్లాలో 135 ట్రాక్టర్లు, మూడు హార్ వెస్టర్లు అందించనున్నట్టు అధికారులు తెలిపారు. ఒక్కొ రైతు మిత్ర గ్రూపులో ఐదు నుంచి 10 మంది రైతుల వరకు ఉంటారు. వీరికి ట్రాక్టర్లు సబ్సిడీ రుణ ప్రాతిపదికన అందిస్తారు. ఒక్కో ట్రాక్టరు విలువ రూ.6 నుంచి 9 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. మొత్తం 16 కంపెనీలకి చెందిన ట్రాక్టర్లను కొనుగోలుకు ప్రభుత్వం అంగీకరించింది. రైతు మిత్ర గ్రూపులకు సహకార సంఘాల ద్వారా రుణం మంజూరు చేసి వీటిని అందిస్తారు.

మొత్తం విలువలో 50 శాతం రుణం, 40 శాతం ప్రభుత్వ సబ్సిడీ, 10 శాతం రైతు గ్రూప్ లు భరించెలా ప్రణాళిక సిద్ధం చేశారు. 40 శాతం సబ్సిడీ రైతు మిత్ర గ్రూపుల తరుపున సంబంధిత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లిస్తుంది. వరి కోత యంత్రం విలువ రూ. 25 లక్షలుగా ఉంది. వీటిని వ్యవసాయ సీజన్ లో సంబంధిత గ్రూపు సభ్యులు వినియోగించుకుని, మిగతా రైతులకు తక్కువ అద్దెకి ఇస్తారు. వీటిల్లో ట్రాక్టర్లను మాత్రం సీజన్ ముగిసిన అనంతరం ఇతరులకు వీటిని అద్దెకు ఇస్తారు. వరికోత యంత్రాలను మాత్రం ఖరీఫ్, రబీ సీజన్‌లలో వరినూర్పిడికి వినియోగిస్తారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ రైతు మిత్ర గ్రూపులను ఎంపిక చేశారు. ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల పూర్తి చేశారు. గుంటూరులోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి జెండా ఊపి ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. తరువాత ఆయా జిల్లాల్లో స్థానిక మంత్రులు, అధికారులు రైతులకు అందచేస్తారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి, కలెక్టరు

స్థానిక వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ట్రాక్టర్ల పంపిణీ సభ వేదికను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలసిలరఘురాం, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ తదితరులు గురువారం సాయంత్రం పరిశీలించారు. ఉదయం 10 గంటలకు ఈసభ ప్రారంభం అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

ఉమెన్ టి20 క్రికెట్ లీగ్‌లో మంగళగిరి అమ్మాయి

(మొదటి పేజీ తరువాయి)

బ్లేజర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే పావని లెఫ్ట్ ఆర్మ్ స్పిన్, ఆల్ రౌండర్‌గా తన ప్రతిభను చూపనునానరు. విజయవాడ నలంద డిగ్రీ కళాశాలలో బీకాం ఫైనలియర్ చదువుతున్న పావని ఎనిమిదేళ్లుగా క్రికెట్ సాధన చేస్తున్నారు. కోచ్‌లు కృష్ణారావు, మస్తాన్‌రెడ్డి పర్యవేక్షణలో మెలకువలు నేర్చుకుంటూ రాణిస్తున్నారు.

మొదటి సీజన్‌లో వైజాగ్ డాల్ఫిన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన పావన ఆ జట్టు రన్నరప్‌గా నిలవడంలో తన వంతు కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెటరల్లో పావని బౌలింగ్‌లో మూడో స్థానంలో, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్‌లో ప్రథమ స్థానంలో ఉన్నారు. అనేక టోర్నీలు ఆడిన పావని మంగళగిరి నుంచి మొదటి మహిళా క్రికెట్ ప్లేయర్ కావడం గమనార్హం. పావని తండ్రి శ్రీనివాసరావు స్థానిక మలేరియా డిపార్టుమెంటులో ఎంపిహెచ్‌ఎగా పనిచేస్తున్నారు. సోదరుడు పవన్ సాయి రాహుల్ కూడా క్రికెటరే.

ఆలపాటి 'పెళ్ళికానుక' పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

నియోజకవర్గంలో ఆలపాటి పెళ్ళికానుక పంపిణీ జరుగుతుంది ఒక్కరోజులోనే మూడు కుటుంబాలకు పెళ్ళికానుక పంపిణీ జరిగింది. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెళ్ళికానుకపై ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నెల ఒకటి నుండి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు ఎవరు వివాహం చేసుకున్నా వారి మతాచారాల ప్రకారం ఉంగరం గాని, తాళిబొట్టు కానీ బహూ కరించటం జరుగుతుందని చెప్పారు. అద విధంగా గురువారం ఒక్కరోజే నియోజక వర్గంలో మూడు కుటుంబాలకు పెళ్ళికానుక పంపిణీ జరిగింది. పట్టణంలోని 38వ వార్డులో నవ వధువు సాయి కీర్తి కి మంగళ సూత్రాన్ని బాపట్ల పార్లమెంట్ తెలుగు మహిళ అధ్యక్షు రాలు డాక్టర్ పృథ్విలత చేతుల మీదుగా అందిం చారు. తెనాలి మండలం గుడివాడ గ్రామంలోని సౌపాటి నాగేశ్వరరావు, విజయలక్ష్మి ఏకైక పుత్రిక దీపిక వివా హమునకు ఉంగరాన్ని ఆలపాటి రాజేంద్ర పసాద్ మార్గదర్శకాల మేరకు మండల,గ్రామ పార్టీ నాయకులు అంద జేశారు. కొల్లిపర మండలం,మున్నంగి గ్రామంలో వధువు కన పాల కీర్తి కి ఉంగరం అందించారు. ఆయా కార్యక్రమాల్లో అక్కిశెట్టి వెంకటేశ్వర రావు, సోమవరపు నాగేశ్వర రావు, పెదబాబు, జొన్నాదుల మహేష్, వెల్లంకి సాంబశివరావు, మైత్ర శ్రీరామ మూర్తి, ముళ్ళపూడి వెంకట్, గుడివాడ సర్పంచ్ ఎడ్లపాటి రాకేష్ , గొట్టిముక్కల చందు, కర్రే చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆరేళ్లుగా అదిగో.. ఇదిగో...!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించకుండా అప్పటి పాలక వర్గాలనే 2019 వరకు కొనసాగించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కాలందీరిన పాలక వర్గాలను తొలగించి 2019-20లో సొసైటీలకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించింది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు కలెక్టరు, సొసైటీలకు మండల స్థాయి అధికారు లను పర్సన్ ఇన్‌ఛార్జిలుగా నియ మించింది.

2020లో సహకార సంఘాల చరి త్రలోనే తొలిసారిగా నామినేటెడ్ సభ్యు లతో కమిటీలను నియమించారు. డిసిసిబి చైర్మన్‌గా రాతంశెట్టి సీతా రామాం జనేయులు రెండున్నరేళ్లుగా ఈ పదవిలో కొనసాగుతున్నారు. ఆయనతో పాటు మరో ఆరుగురు డైరక్టర్లుగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో 150 సహకార సం ఘాలకు ఒకరు చైర్మన్, ఇద్దరుసభ్యులతో పాలక వర్గాలుగా కమిటీలను నియ మించారు. వీరంతా వైసిపికి చెందిన వారే. మొత్తం 169 సంఘాలు ఉండగా ఆర్థిక లావాదేవీల్లో అక్రమాలు జరిగిన సంఘాలలో విచారణ కొనసాగుతున్నం

దున 19 సంఘాల్లో పర్సన్ ఇన్‌ఛార్జిల పాలన కొనసాగుతోంది. మొత్తం 863 ఆర్‌బికేలకు అనుసంధానంగా సొసైటీల సంఖ్య పెంచాలని కూడా ఒకదశలో ప్రభుత్వం ఆలోచించింది. కానీ ఇది కూడా కార్యరూపం దాల్చలేదు.

సహకార సంఘాల ఎన్నికలు నిర్వ హించాలని రెండేళ్ల క్రితమే కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. కరోనా ప్రభావం తగ్గిన తరువాత నిర్వహిస్తామని ప్రభుత్వం అప్పట్లో చెప్పినా మళ్లీ కదలిక లేదు. రానున్న 10 నెల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగే పరిస్థితులు కన్పిస్తుండటంతో ఇప్పట్లో సహకార ఎన్నికలు జరిగేపరిస్థితి కన్పించడం లేదు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్త నాలు, పురుగు మందులు అందిస్తున్నా గిడ్డంకులు లేకపోవడం వల్ల ఈ సేవలు పాక్షికంగానే ఉన్నాయి. అందువల్ల సహ కార సంఘాలను ఆర్‌బికేలకు అను సంధానం చేసేలా రెండేళ్ల క్రితమే ఆలో చించిన ప్రభుత్వం ఆ తరువాత ఈ అం శంలో వెనక్కితగ్గింది.

ఇందుకోసం సహ కార సంఘాలను పెంచుతున్నట్టు గతేడాది ప్రచారం జరిగినా మళ్లీ కదలిక లేదు. సహకార సంఘాలను పెంచితే నాబార్డు ద్వారా సహకార సంఘాలకు గిడ్డంగుల నిర్మాణానికి నిధులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశాలు ఉన్నాయని ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినా ఇంతవరకు స్పందన లేదు.

బహిరంగ ప్రకటన

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, తెనాలి వారి కోర్టులో.

సక్సెషన్ ఓపి నెం:21/2023

బిట్వీన్:
వరికూటి వెంకటరమణ మరియు ఇద్దరు ఇతరులు. ....పిటిషనర్లు.

ఎదిరి

పబ్లిక్ ఎట్ లార్జ్ ...రెస్పాండెంట్లు..

నా క్లయింట్లు అయిన 1) వరికూటి వెంకట రమణ, భర్త లేటు వరికూటి సాంబశివరావు, 2) వరికూటి వెంకటకృష్ణ, తండ్రి లేటు వరికూటి సాంబశివరావు మరియు 3)ప్రసాదం తేజశ్రీ, తండ్రి లేటు వరికూటి సాంబశివరావు అను వారలు పై నెంబరు పిటీషన్ ను దాఖలు చేసికొని వున్నారు. ది.8-9-2017 వ తేదీన వరికూటి సాంబశివరావు గారు ఇంటిస్టేటుగా మరణించినారని, వారికి నా క్లయింట్లు అయిన పైవారలు మాత్రమే వారసులనీ, వేరే వారసులు ఎవ్వరూ లేరని, కావున తమకు వారసత్వ ధృవీకరణ పత్రమును జారీ చేయమని కోరుతూ నా క్లయింట్లు అయిన పై వారలు పై నెంబరు పిటీషనును కోర్టులో దాఖలు చేసుకొని వున్నారు. అందుగురించి ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల అట్టి వారు ది. 20-6-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తెనాలి వారి కోర్టు ఎదుట స్వయముగా కానీ లేదా ప్లీడరుగారి ద్వారా కానీ హాజరు అయి, తమకు ఉన్న అభ్యంతరములు శ్రీ కోర్టువారికి తెలియపరచు కొనవచ్చును.

ఇట్లు
జి.యస్. నాగేశ్వరరావు,
పిటిషనర్ల తరపు న్యాయవాది.
సెల్ నెం: **9703759523.**

తెనాలిలో రౌడీ షీటర్ దారుణ హత్య

- మృతుడు ఓ హత్య కేసులో నిందితుడు
- పాత కక్షల నేపథ్యంలోనే హత్య

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో ఓ రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ముసుగులో వచ్చిన అగంతకులు అతడిని వెంటాడి కత్తులతో నరికి చంపి పరారయ్యారు. పట్టపగలు నడి రోడ్డుపై జరిగిన హత్యపై స్థానికులు భయా ందోళనలకు గురయ్యారు. పోలీసులు వెల్ల డించిన వివరాల ప్రకారం స్థానిక పాండు రంగపేటకు చెందిన మట్టే ప్రశాంత్(35)ను గురువారం ఉదయం చెంచుపేట ప్రాంతంలోని ఓ కన్వెన్షన్ వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి, వెంబడించి, కత్తులతో పొడిచి హత మార్చారు. మృతుడు ప్రస్తుతం గుంటూరులో ఓ ప్రైవేటు విద్యా సంస్థలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఓ హత్య కేసులో నింది తుడుగా ఉన్న ప్రశాంత్‌పై పట్టణ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉంది. పాత కేసుకు సంబంధించి ప్రశాంత్‌కు బెదిరింపు ఫోన్లు వస్తు న్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అన పర్తిలో తన భార్య తరఫు బంధువుల ఇంట జరిగిన ఓ కార్యక్రమంలో హాజరయ్యేందుకు వెళ్ళిన ప్రశాంత్, మంగళవారం తెనాలిలో ఉన్న తల్లి వద్దకు వచ్చాడు. అదే రోజు ఇంటి నుంచి బయటకు వెళ్ళిన ప్రశాంత్ ఆ రాత్రి ఓ మిత్రు నితో కలిసి ఉన్నట్లు తల్లికి సమా చారమచ్చాడు. బుధ వారం రాత్రి తిరిగి తల్లి ఫోన్ చేయగా, ఇంటికి వస్తున్నట్లు చెప్పా డని, కాని ఇల్లు చేరలేదని, గురువారం ఉదయాన్నే తన కొడుకు హత్యకు గురైనట్లు సమాచారం అందిందని ఘటనా స్థలంలో మృతుని తల్లి వాపోయింది. ఘటనా స్థలాన్ని సం దర్శించిన డిఎస్పీ బి.జనార్ధనరావు మాట్లాడుతూ మృతునిపై రౌడీ షీట్ ఉందని, అయితే,ఏడాది కాలంగా ఎలాంటి గొడవల్లోనూ లేడన్నారు. గతంలో ఓ కేసు విషయంలో ఎవరితోనో స్పర్ధలున్నాయని,ఆ విషయంపై అతని తల్లితో కూడా మృతుడు చర్చించినట్లు సమాచారముందన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మట్టి ప్రశాంత్ (ఫైల్‌ఫోటో)

ఘటనా స్థలంలో ప్రశాంత్ మృతదేహం

నకిలీ పోలీసు అరెస్ట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బడ్డీ కోట్టు వద్ద పోలీసు పేరుతో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని మంగళగిరి రూరల్ పోలీసులు గురువారం ఆరెస్ట్ చేశారు. ఈ మేరకు వివరాలను మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ జె.క్రాంతి కిరణ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంగళగిరి మండలం యర్రబాలెంలో ఆకుల శివనాగరాజు బడ్డీ కొట్టు నడుపుతూ జీవిస్తున్నాడు. మంగళగిరి పట్టణంలోని గండాలయ పేటకు చెందిన చెన్నుపల్లి మోహన్ గత ఏడు నెలలుగా శివనాగరాజు కొట్టు వద్దకు వెళ్లి పోలీసు పేరుతో బెదిరించి నగదు వసూలు చేశాడు. అనుమానం వచ్చిన శివనాగరాజు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు మోహన్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు. బాధితుని వద్ద నుండి సుమారు రూ.5 వేలు విడతల వారిగా నిందితుడు వసూలు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. విలేకరుల సమావేశంలో పోలీస్ సిబ్బంది బి.బాలాజీ నాయక్, సిహెచ్ రామకృష్ణ, బి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

రాజధాని ప్రాంతంలోని కృష్ణాయపాలెం లేఅవుట్ నందు తాడేపల్లిలోని బ్రహ్మానందపురం, ఆంధ్ర రత్నకట్ట, మహానాడు -1 సచివాలయాలకు చెందిన సుమారు 750 మంది లబ్ధిదారులకు గురువారం సాయంత్రం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత నలభై ఏళ్లగా సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, సొంత ఇంటి కల నెరవేర్చడంపై లబ్ధిదారుల ఆనందం వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు.

నవులూరు లే అవుట్‌లో..

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నవులూరు లేఅవుట్ నందు ఇందిరానగర్, ఎల్బీనగర్, వీవర్స్ కాలనీ, షరాఫ్ బజార్, ఇస్లాంపేట, బ్రహ్మానందపురంకు చెందిన 823 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పేదలను గుర్తించి సొంత ఇంటి కలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే తో పాటు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, సచివాలయ సిబ్బంది, ఆయా వార్డుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటి పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

మండలంలోని పుసులూరులో పేకాట స్థావరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. పెదనందిపాడు ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ తన సిబ్బందితో దాడి చేసి 8 మందిని జూదరులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు..

పట్లవీడు హత్య కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం పట్ల వీడు గ్రామంలో గత నెల 28వ తేదీన జరిగిన హత్య కేసులో నిందితుడు ఫకీరయ్యను పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ సిఐ సమీముల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పకీరయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు. ఫకీరయ్య ,చనిపోయిన అక్కెం వెంకయ్య వరుసకు అన్న దమ్ములని, వారిద్దరి మధ్య పొలం వివాదం ఉందని తెలిపారు. ఆ వివాదం నేపథ్యంలోనే వెంకయ్యను ఫకీరయ్య హత్య చేసినట్లు వివరించారు. పరారీలో ఉన్న నిందితుడిని నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వద్ద గురువారం అరెస్టు చేసి మాచర్ల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు

మలేరియా నివారణ మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ఆత్మకూరు గణపతి నగర్ డాక్టర్ వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో జాతీయ కీటక జనిత వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక మలేరియా సబ్ యూనిట్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి 30 వరకు జరిగే మలేరియా నివారణ మాసోత్సవాలను ప్రారంభించారు. ముఖ్యఅతిధిగా గణపతి నగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి అనూష హాజరై మాసోత్సవాలను ప్రారంభించారు. నగరంలో మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ దోమల కారణంగా మలేరియా వ్యాప్తి చెందు తుందని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రభలే వ్యాధి మలేరియా అన్నారు. వణుకుతో కూడిన చలి జ్వరము, తీవ్ర మైన తలనొప్పి, ఒళ్ళు నొప్పులు లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎ.శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొనఆనరు.

ఎక్సరే, డెంటల్ రూమ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గురువారం సాయంత్రం రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్సరే రూమ్, డెంటల్ రూమ్ లను పొన్నూరు ఎమ్మెల్యే, వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కిలారి వెంకట రోశయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి పేద ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ సిపి ప్రభుత్వానిదేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు, పట్టణాల్లో అర్బన్ హెల్త్ సెంటర్లు అన్నీ మౌలిక వసతులతో నిర్మించారని కొనియాడారు. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారిగా ఎక్సరే రూమ్, డెంటల్ రూమ్ లను అన్ని రంగులతో ఏర్పాటు చేశామన్నారు. గత పాలకులు విద్యా వైద్య వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ సిపి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా వైద్య వ్యవసాయ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెద్ద ఎత్తున వాటిని అభివద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో కమిటీ హెల్త్ సెంటర్ ను కోటి రూపాయలతో మరింత అభివద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బందితోపాటు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'నిన్ను నమ్మం చంద్రబాబు'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ పేదలతో పాటు, వైసిపి నేతలు, కార్యకర్తలు 'నిన్ను నమ్మం బాబు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ఎస్టీ విభాగం గుంటూరు జిల్లా నేత ఎండేటి సుబ్బయ్య మాట్లాడుతూ దేశంలోనే కల్లబొల్లి మాటలు చెప్పడంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని, వైసిపి మేనిఫెస్టో, పక్క రాష్ట్రాల మేనిఫెస్టోను చంద్రబాబు కాపీ కొట్టి మహానాడులో సరికొత్త డ్రామాకు తెర తీశారని విమర్శించారు.

పాస్‌పోర్టు పోయినది

తెనాలి పట్టణం, మార్కెట్ ప్రాంతానికి చెందిన షేక్ ఇమ్రాన్ మొహిద్దీన్, తండ్రి రహీమ్, ఆధార్ నెం. 463328739716 కు చెందిన **X0905974** నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. ది. 29-05-2023న సమీపంలోని జిరాక్స్ షాపులో జిరాక్స్ తీయించిన సమయంలో జారిపోయినది. ఆ ప్రాంతంలో ఎంత వెదికినా దొరకలేదు. కావున పై తెలిపిన పాస్‌పోర్టు దొరికిన వారు ఈ క్రింది చిరునామాలో అందించగలరు.

ఇట్లు
షేక్ ఇమ్రాన్ మొహిద్దీన్,
తండ్రి : రహీమ్, డోర్ నెం. 15-10-2,
మార్కెట్ ఏరియా, తెనాలి, గుంటూరుజిల్లా.
ఎ.పి. - 522201.
సెల్ : 98495 97769

కోర్టు నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 1323/2020

బిట్వీన్ :
నూనె విఠల్‌నాథ్ ...వాది
ఎదిరి
మెస్సర్స్ యస్.ఆర్.యస్. ప్రాజెక్ట్స్ రిప్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్, గోల్లా విజయకుమార్ వగైరా ... ప్రతివాదులు

టు,
డి1- మెస్సర్స్ యస్.ఆర్.యస్. ప్రాజెక్ట్స్ రిప్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్, గోల్లా విజయకుమార్ తండ్రి : ఏసురత్నం.
డి2 - గోల్లా విజయకుమార్, తండ్రి ఏసురత్నం, ఇరువురి అడ్రస్ : ప్లాట్ నెం.502, వజ్ర హోమ్స్, 1వ లైన్, కోదండరామయ్యనగర్, చుట్టుగుంట, గుంటూరు.

పై నెంబరు దావాను వాది తనకు రావలసిన బాకీ నిమిత్తం ప్రతివాదులు అయిన మీపై దాఖలు చేసుకొని సదరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారం మీరు ది. 14-6-2023న ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటుగారి ద్వారా గానీ, హాజరయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 14-6-2023

ఎ.ఆర్.శ్రీనివాస్ మూర్తి,
వాది తరఫు అడ్వకేట్,
2వలైను, కృష్ణనగర్, గుంటూరు.
సెల్ : 8019326548.

పేరు మార్పు

పిన్నమనేని కోటేశ్వరరావు గారి కుమార్తెనైన పొన్నమనేని లావణ్య (PONNAMANENI LAVANYA) (పాతపేరు) అను నేను డోరు నెం. 14-5-19, 16వ వార్డు, నేతాజీనగర్, శ్రీనగర్‌కాలనీ, నిడుబ్రోలు, పొన్నూరు పట్టణం - 522 124 వాస్తవ్యురాలను. పొన్నమనేని లావణ్య (PONNAMANENI LAVANYA) (పాతపేరు) అను నేను ఇక నుండి నా పేరును పిన్నమనేని లావణ్యగా (PINNAMANENI LAVANYA) (కొత్తపేరు) మార్చుకొను చున్నాను. కావున ఇప్పటి నుండి అన్ని వ్యవహారాలలోను నా పేరును పిన్నమనేని లావణ్యగా (PINNAMANENI LAVANYA) (కొత్తపేరు) వ్యవహరించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
పిన్నమనేని లావణ్య

పేరు మార్పు

పిన్నమనేని కోటేశ్వరరావు గారి కుమార్తెనైన పినమనేని లావణ్య (PINAMANENI LAVANYA) (పాతపేరు) అను నేను డోరు నెం. 14-5-19, 16వ వార్డు, నేతాజీనగర్, శ్రీనగర్‌కాలనీ, నిడుబ్రోలు, పొన్నూరు పట్టణం - 522 124 వాస్తవ్యురాలను. పినమనేని లావణ్య (PINAMANENI LAVANYA) (పాతపేరు) అను నేను ఇక నుండి నా పేరును పిన్నమనేని లావణ్యగా (PINNAMANENI LAVANYA) (కొత్తపేరు) మార్చుకొను చున్నాను. కావున ఇప్పటి నుండి అన్ని వ్యవహారాలలోను నా పేరును పిన్నమనేని లావణ్యగా (PINNAMANENI LAVANYA) (కొత్తపేరు) వ్యవహరించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
పిన్నమనేని లావణ్య

సమస్యల మంటల్లో అగ్నిమాపక కేంద్రం

- దీర్ఘకాలికంగా భర్తీ అవ్వని ఖాళీలు
- ఉన్న సిబ్బందిపై పనిభారం
- విశ్రాంతి గదులకూ కరువే

విశ్రాంతి కోసం అరకొర సదుపాయాలతో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నియోజకవర్గ కేంద్రమైన చిలకలూరిపేట పట్టణంలో 1977లో ప్రారంభమైన అగ్ని మాపక కేంద్రం ప్రస్తుతం సమస్యల మంటల్లో చిక్కుకుంది. ఈ కేంద్రం పరిధిలో చికలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల, పెదనందిపాడులో సగభాగం, మార్టూరు మండలాల్లోని 70-90 గ్రామాలున్నాయి. ఈ కేంద్రానికి సింగిల్ యూనిట్ కింద ఒక అగ్నిమాపక వాహనం ఉండగా రెండెకరాల్లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇందులో ఎక్కువ భాగాన్ని మున్సిపాల్టీ వినియోగిస్తుండగా అగ్నిమాపక కేంద్రం 70-80 సెంట్లకే పరిమితమైంది. సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి గదులు కరువయ్యాయి. రేకుల షెడ్డులో నానా అవస్థ పడుతున్నారు. అగ్నిమాపక కేంద్రంలో ఒక ఎస్ఐ, 16 మంది లీడింగ్ ఫైర్‌మెన్లు (ఎల్ఎఫ్), ముగ్గురు డ్రైవర్లు మొత్తం 20 మంది సిబ్బంది ఉండాలి. ప్రస్తుతం చిలకలూరిపేటలో 10 మందే ఎల్ఎఫ్‌లు ఉండగా ఆరు ఖాళీగా ఉన్నాయి. ఒక డ్రైవర్ పోస్టు ఖాళీగా ఉంది. స్టేషన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న మరో డ్రైవర్ దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. దీంతోఉన్న సిబ్బందిపైనే పని భారం పడుతోంది.

అగ్నిమాపక కేంద్రానికి ఉన్న వాహనా నీటి సామర్థ్యం 4-5 వేల లీటర్లు ఉంటుంది. కేంద్రం పక్కనే సుమారు 50 అడుగుల దూరంలో మున్సిపాలిటీకి చెందిన వాటర్ ట్యాంకులున్నా వాటి నుండి ఫైరింజన్లకు నీరు నింపడానికి అనుమతులు ఇవ్వడం లేదు. దీంతో మూడున్నర కిలోమీటర్ల దూరంలోని ఓగేరే వాగు పక్కనున్న బావి వద్దకు వెళ్లి నీటిని నింపుతున్నారు. ఇదంతా ఒకెత్తయితే ట్రాఫిక్ రద్దీ, విద్యుత్, కేబుల్ తీగలు, కటౌట్ల కారణంగా వాహనం రాకపోకలకు ఆలస్యం అవుతోందని, తీవ్ర ఇబ్బందిగా ఉందని సిబ్బంది చెబుతున్నారు. చిన్న తరహా పరిశ్రమల కేంద్రంగా ఉన్న గణపవరంలో అనేక మిల్లులున్నాయి. వీటిల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సత్వరమే వెళ్లడం చాలా ముఖ్యమని, లేకుంటే నష్టం పెరుగుతుందని సిబ్బంది చెబుతున్నారు.

దీనిపై సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో బొప్పూడి ఆంజనేయస్వామి గుడి వద్ద గల మిర్చి ఏసీ గోదాములో అగ్ని ప్రమాదం సంభవిస్తే మంటలను అదుపు చేయడానికి రోజుల తరబడి శ్రమించాల్సి వచ్చిందని, మరో ప్రమాదంలో బాధితులు పూర్తిగా నష్టపోయారని చెప్పారు. కీలకమైన ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందని, సమస్యలను పరిష్కరించడంతోపాటు సిబ్బందికి విశ్రాంతి గదులూ ఏర్పాటు చేయాలని కోరారు.

రైతులకు మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

2,55,705 మందికి రూ.140.96 కోట్ల రైతుభరోసా

ఇన్‌పుట్ సబ్సిడీ కింద మరో రూ.294.15 కోట్లు మంజూరు

ప్రజాశక్తి - నరసరావుపేట

రైతు భరోసా-పిఎం కిసాన్ పతకాల కింద రైతులకు పెట్టుబడి సాయం, ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీని కర్నూరు జిల్లా పత్తికొండ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పల్నాడు కలెక్టరేట్ నుండి కలెక్టర్ ఎల్.శివశంకర్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి వర్చువల్‌గా పాల్గొన్నారు. రైతు భరోసా జిల్లాలో 2,55,705 రైతులకు రూ.140.96 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. పల్నాడు జిల్లాలో మార్చి, ఏప్రిల్, మే నెలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఇన్పుట్ సబ్సిడీ కింద 3224 మంది రైతులకు చెందిన 5673.89 ఎకరాలకుగాను రూ.294.15 కోట్ల మంజూరైనట్లు వివరించారు. ఈ మేరకు మెగా చెక్కులను లబ్ధిదార్లకు అందించారు.

లబ్ధిదారుడైన వికలాంగునికి చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

చిప్స్ పరిశ్రమ ఏర్పాటుకు చెక్ అందజేత

ప్రజాశక్తి - నరసరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం, ఏనుగుపాలేనికి చెందిన వికలాంగుడు గుడిపూడి అంకారావు ప్రధానమంత్రి గ్రామీణ ఇన్‌కం జనరేషన్ (పిఎంఇజిపి) పథకం ద్వారా గ్రామంలో బంగాళదుంప చిప్స్ తయారీ చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ తోడ్పాటును అందించారు. గతంలో అంకారావు జిల్లా కలెక్టర్ ద్వారా రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం లబ్ధిదారుడు రుణం మంజూరుకు బ్యాంక్‌కు చెల్లించాల్సిన రూ.50 వేలకు గాను రూ.10 వేలు మాత్రమే ఉన్నాయని సహాయం చేయాలని కలెక్టర్‌ను అభ్యర్ధించగా స్పందించిన జిల్లా కలెక్టర్ రూ.40 వేలన తన వ్యక్తిగతంగా సమకూర్చారు. దీంతో చిన్నతరహా పరిశ్రమ స్థాపనకు యంత్రాలు కొనుగోలు నిమిత్తం లబ్ధిదారుడు అంకారావుకు కెనరా బ్యాంకు ఏనుగుపాలెం శాఖ అధికారులు రూ.2.50 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ ద్వారా గురువారం అందించారు. ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకొని పరిశ్రమలు స్థాపించి, బ్యాంకు రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని, మంచి జీవనోపాధి పొందుతూ జీవితంలో వృద్ధి సాధించాలని లబ్ధిదారునికి కలెక్టర్ సూచించారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - నరసరావుపేట

నూతనంగా ప్రారంభం అవుతున్న వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్లో పల్నాడు జిల్లాలోని అన్ని వర్గాల చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ అధినేత డాక్టర్ సూరా ప్రదీప్ కుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రత్యూష దంపతులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. స్థానిక గుంటూరు రోడ్డులో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సూరా ప్రదీప్ కుమార్ రెడ్డి సతీమణి డాక్టర్ లంక ప్రత్యూష ఆధ్వర్యంలో నెలకొల్పిన వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యరంగానికి పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కేంద్ర బిందువుగా మారిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన పద్ధతిలో వైద్య సేవలు అందించాలన్నారు. ఇప్పటికే ప్రజల్లో మంచిపేరు తెచ్చుకున్న డాక్టర్ లంకా ప్రత్యూష వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కారసాని శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎంరామలింగారెడ్డి, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, కల్పతరువు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ లంకా రఘురామిరెడ్డి, సంకట సుబ్బారెడ్డి, ఐ.దానారెడ్డి, డాక్టర్ మేకల చంద్రకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రెంటచింతల : రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మల్లవరంలో ఓ వేడుకకు హాజరయ్యేందకు గురువారం వచ్చిన ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆర్‌బికె, సచివాలయం, పాలకేంద్రం,హెల్త్ సెంటర్, నిర్మాణంతోపాటు రూ.80 లక్షలతో సిసి రోడ్లు వేయించామన్నారు. రూ.50 లక్షలతో కిలోమీటరు వరకు తారురోడ్డు వేశామని, ఇంటింటికీ తాగునీరు అందించామని అన్నారు.

ప్రారంభోత్సవంలో మంత్రి రాంబాబు, కలెక్టర్ శివశంకర్, డైరెక్టర్ బాబి తదితరులు

సేవా భావంతో అనన్య హాస్పిటల్

మంత్రి అంబటి రాంబాబు, ఇతర ప్రముఖులు

ప్రజాశక్తి - నరసరావుపేట

కరోనా సమయంలో పేదలకు వైద్య సలహాలివ్వడమే కాకుండా నిత్యావసర సరుకులు, పోలీసులకు ఉచిత వైద్య పరీక్షలు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసి అనన్య హాస్పిటల్ అధినేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ తన సేవా తత్పరతను చాటుకున్నారని రాష్ట్ర జలవ నరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక పల్నాడు రోడ్డులోని అనన్య హాస్పిటల్ అదే రోడ్డులోని మయూరి సెంటర్ నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా ప్రారంభోత్సవంలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మానాయుడు, సినీ డైరెక్టర్ బాబి తదితరులు డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ శ్రీవిద్యకు అభినందనలు తెలిపారు. పల్నాడు జిల్లాలో పల్మనాలజీ, జనరల్ వైద్య సేవల పట్ల అనతీకాలంలో మంచి వైద్యులుగా డాక్టర్ సాయికృష్ణ పేరు గడించారని ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు వంటి ప్రముఖ నగరాలకు దీటుగా సమర్థవంతమైన వైద్య సేవలకు పల్నాడు జిల్లా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. డాక్టర్ సింగరాజు సాయికృష్ణ మాట్లాడుతూ పుట్టి పెరిగిన ప్రాంతానికి సేవ చేసి ఋణం తీర్చుకోవాలనే తనతో పాటు తల్లిదండ్రుల నిర్ణయం మేరకు నరసరావుపేటలోనే తమ హాస్పిటల్ స్థాపించినట్లు చెప్పారు. సింగరాజు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, వీటినింకా విస్తరిస్తామని చెప్పారు. మారుమూల ప్రాంతాలకూ వైద్యాన్ని విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ ఎం.రమేష్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అరవిందబాబు, వైద్యులు గజ్జల బ్రహ్మారెడ్డి, పి.రామలింగారెడ్డి, కారసాని శ్రీనివాసరెడ్డి, కడియాల వెంకటేశ్వరావు, వరబాబు, రాంప్రసాద్, వైసిపి నాయకులు ఎన్.రాజనారాయణ పాల్గొన్నారు.

కుంచనపల్లి జాతీయ రహదారి వద్ద ప్రజాసంఘాల నిరసన

గుంటూరులో మానవహారంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు

రెజ్లర్ల పోరాటానికి విస్తృత మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

మహిళా క్రీడాకారులను లైంగిక వేధింపులకు గురి చేసిన బిజెపి ఎంపి బ్రిజ్ బూషణ్ సింగ్‌ను పదవిలో నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని, మహిళా రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు శంకర్ విలాస్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి. రాధాకష్ణమూర్తి, పిడిఎస్‌యు నాయకులు గనిరాజు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, యుటిఎఫ్ నాయకులు షేక్ షకీలా బేగం, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, హనుమంతరావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్తిలు ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.నళినీకాంత్, షేక్ ఖాశింవలి, బి సత్యనారా యణ, ఆది నికల్సన్, షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

ఎల్ఐసి ఉద్యోగులు నిరసన..

మహిళా రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా గురువారం స్థానిక అరండల్‌పేట, ఎల్ఐసి కార్యాలయం వద్ద మద్యాహ్నం భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మచిలీపట్నం, ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ డివిజన్ కో కన్వీనర్ ఎన్.సుధారాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి ఎన్నో పతకాలు, పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్ల ఆందోళన పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరి ఏమాత్రం సరికాదన్నారు. కాలయాపన చేయకుండా తక్షణమే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక యూనిట్స్ నాయకులు టి.అనసూయారాణి, సిహెచ్. మధుబాల, పి.శ్రీదేవి, ఎ.ఉషాబాల, సి.శేషకుమారి, కె.విశ్వశాంతి, సిహెచ్.రాధికాదేవి, పి.అరుణకుమారి, వి.మాధవీలత, బి.పద్మావతిదేవి తదతరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : రెజ్లర్లపై లైగింక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బిజ్‌భూషన్‌పై కఠిన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఢిల్లీలో రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి మద్దతుగా తాడేపల్లి రామయ్య కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో సిఐటియు నాయకులు శౌరిబర్తులం, సిహెచ్. నాగమణి, వెంకన్న, వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, కె.లక్ష్మి, రహ్మద్‌బి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి : తెనాలిలో ఢిల్లీలో మహిళా రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు సంఘీభావంగా స్థానిక అన్నాబత్తుని పురవేదిక వద్ద సిఐటియూ ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియునాయకులు కె.బాబుప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి, కె.రవికుమార్, ఎం.సాంబశివ రావు, పి.కోటేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, టి.పాములు, నల్లయ్య, సురేష్. శ్యామ్, టి.వెంకటేశ్వర్లు, వి.శ్రీధర్, పి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని రాజధాని డివిజన్ అధ్యక్ష,కార్యదర్శి ఎం రవి,ఎం భాగ్యరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా క్రీడాకారులను లైంగిక వేధింపులకు గురి చేసిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగును అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సిఐటియు రాజధాని కమిటీ ఆధ్వర్యంలో తుళ్లూరులో లైబ్రరీ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, పేరం బాబురావు, మదర్ థెరీసా ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు జెట్టి నరేంద్ర,షేక్ జానీ,బుజ్జి, కోటేశ్వరరావు, గోపిరాజు, పాల్గొన్నారు.

ఫిరంగిపురం : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రెజ్లర్లకు మద్దతుగా నిరసన తెలిపారు. పొనుగుపాడులో వ్యకాస ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.కార్యక్రమాల్లో ప్రజాసంఘాల నాయకులు ఎస్ఎం వలి, ఎం భాస్కర్, శ్రావణ్ కుమార్, బాలయ్య పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్ : తాడేపల్లిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కుంచనపల్లి జాతీయ రహదారి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మర్రాపు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు జొన్నా శివ శంకర్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డి వెంకటరెడ్డి, వేముల దుర్గారావు, పి ఉష, గిరిజ, బూరగ వెంకటేశ్వరరావు, సిపిఐ ముసునూరు సుహాస్‌పాల్గొన్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న ఎల్ఐసి మహిళా ఉద్యోగులు

ఫిరంగిపురం, పొనుగుపాడులో

తుళ్లూరులో

తాడేపల్లిలో

తెనాలిలో

సిఎం పర్యటనకు జిఎంసి పటిష్ట చర్యలు

ఇన్‌ఛార్జి నగర కమిషనర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం గుంటూరు పర్యటన నేపథ్యంలో నగరపాలక సంస్థ నుండి ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రదానంగా పారిశుధ్యం పనులు సమగ్రంగా జరగాలని సిడిఎంఎ, నగర కమిషనర్ (ఎఫ్ఏసి) పి.కోటేశ్వరరావు జిఎంసి విభాగాధిపతులకు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో సిఎం పర్యటన ఏర్పాట్లపై అదనపు కమిషనర్, విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు.

కమిషనర్ మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్ నుండి చుట్టగుంట జంక్షన్ వరకూ ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, డివైడర్ల పక్కన మట్టి కుప్పలు తొలగించాలని, పారిశుధ్య పనులకు ప్రాంతాల వారిగా ప్రత్యేకంగా కార్మికులతో బృందాలను ఏర్పాటు చేసి, ఎంహెచ్ఓ నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్‌లో, సభావేదిక పరిసరాల్లో మొబైల్ టాయ్‌లెట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సిఎం పర్యటన ముగిసే వరకూ డిప్యూటీ కమిషనర్లకు హెలిప్యాడ్, రూట్, సభావేదిక వద్ద భాధ్యతలు కేటాయించాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. సభకు హాజరయ్యే రైతులకు, ప్రజలకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు 6 పాయింట్స్ ఏర్పాటు చేసి, అందుకు తగిన విధంగా సిబ్బందిని కేటాయించి, అందరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ పెద్దిరోజా, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, యస్.ఈ. భాస్కర్, డిప్యూటీ సిటీ ప్లానర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

తహశీల్దార్ నాగిరెడ్డికి సమస్యను వివరిస్తున్న సిపిఎం నాయకులు

వడ్డేశ్వరం అసైన్డ్ భూమిలో ఇల్లు వేసుకుని జీవిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులర్ చేసి, పట్టాలు ఇవ్వాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎంటిఎంసీ పరిధిలోని తాడేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగిరెడ్డిని కలిసి, వడ్డేశ్వరం సర్వే నెంబరు 80 అసైన్డ్ భూమిలో ఇల్లు వేసుకున్న పేదల ఇళ్ళను రెగ్యులర్ చేయాలని, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు ఇల్లు వేసుకొని, సరైన మౌలిక వసతులు లేకపోయినప్పటికీ అక్కడే నివసిస్తున్నారని అన్నారు. గతంలో అనేకసార్లు తాడేపల్లి మండల అధికారుల , జిల్లా కలెక్టర్ల దష్టికి తీసుకువెళ్లి, పేదల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలని కోరామని అన్నారు. సమస్య పరిష్కారం కాలేదని, పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు రాజధాని ప్రాంతంలో ఒక సెంటు స్థలం ఇస్తున్న క్రమంలో అద్దెలకు నివసించే పేదలు, సెంటు స్థలంలోఇల్లు నిర్మాణం చేపట్టేందుకు అప్పులు చేయాల్సి వస్తుందని అన్నారు. రాజధాని స్థలాలపై కోర్టు తీర్పు పూర్తిగా రాకుండానే పేదలు ఇల్లు నిర్మాణం చేపడితే అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే వడ్డేశ్వరం అసైన్డ్ భూమిలో నివసించే వారికి పేదలు ఇల్లేసుకున్న ఇళ్ల స్థలాలను రెగ్యులర్ చేసి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. స్పందించిన తాడేపల్లి తహసిల్దార్ నాగిరెడ్డి మాట్లాడుతూ సోమవారం వడ్డేశ్వరంలోని పేదల ఇళ్ల స్థలాలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వడ్డేశ్వరం సిపిఎం నాయకురాలు కారసాల స్వాతి, ఎస్ కే కాసింబి, చిన్ని, భ్రమరాంబ, శ్యామ్, ఎస్ కే బాజీ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు ఈనెల 3, 4 తేదీలలో గుంటూరు, బ్రాడీపేట 2/7 బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు. 3 తేదీ ఉదయం 9 గంటలకు క్లాసులు ప్రారంభమవుతాయన్నారు.

ప్రణవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

ఐఎఎస్ ద్వారా ప్రజలకు సేవలు

ప్రణవ్‌కు ఎమ్మెల్సీ కెఎస్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల విడుదలైన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో గుంటూరు నగరంలోని శ్యామలానగర్‌కు చెందిన ప్రణవ్ 60వ ర్యాంకు సాధించి, ఐఎఎస్‌కు అర్హత పొందిన సందర్భంగా గురువారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తన స్వగృహంలో శాలువా కప్పి, బొకే అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్, ముఖ్యంగా ఐఎఎస్ ద్వారా ప్రజలకు సేవలు అందించవచ్చని, సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజల చెంతకు చేర్చవన్నారు. ప్రణవ్‌కు ఆంధ్రాకేడర్ కేటాయించాలని ఆంకాంక్ష వ్యక్తం చేశారు. ప్రవణ్ విజయాన్ని సివిల్ సర్వీసు అభ్యర్థులు ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఆర్ఎస్‌కు ఎంపికైన అశ్విన్ మణిదీప్, సన్ యశ్వంత్, విజయకుమారి పాల్గొన్నారు.

రైతులకు మెగా చెక్కు అందచేస్తున్న కలెక్టర్, తదితరులు

రైతు ఖాతాలకు పంట నష్టం నగదు జమ

ప్రజాశక్తి-గుంటూరు

రైతులు బాగుండాలనే ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా రైతులకు అన్నిరకాల సహాయం అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం కర్నూలు జిల్లా, పత్తికొండ నుంచి సిఎం వరుసగా ఐదవ సంవత్సరం రైతుభరోసా–పీఎం కిసాన్ పథకం మొదటి విడత నిధులను, మార్చి, ఏప్రిల్, మే నెలలో కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి వీక్షించారు.అనంతరం రైతుభరోసా–పీయం కిసాన్ నిధులు జిల్లాలో 1.225 లక్షల రైతు కుటుంబాలకు మంజూరు చేసిన పెట్టుబడి సాయం రూ.91,87,50,000లు, అలాగే 2023 మార్చి, ఏప్రిల్, మేలో అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన 3,088 మంది రైతులకు పెట్టుబడి రాయితీ, పంట కోత అనంతరం నష్టపోయిన 474 మంది రైతులకు రూ. 3,28,19,309లకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ రైతులకు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, ఎన్ఆర్ఈడీసీ డైరక్టర్ కొత్త చిన్నపరెడ్డి, డిప్యూటీ మేయరు సజీల, రైతులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి

- **జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షలో పల్నాడు కలెక్టర్**
- **అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం ఇవ్వాలని, కొన్ని నివేదికలు తనకివ్వాలని ఆదేశం**

ప్రజాశక్తి - నరసరావుపేట

సమసమాజ స్థాపనకు జిల్లా అధికారులు, పోలీసులు, ఎస్సీ, ఎస్టీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు. జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ కమిటీ సమీక్ష సమావేశం కలెక్టరేట్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాలులో గురువారం నిర్వహించారు. జిల్లాల విభజన తర్వాత గతేడాది డిసెంబర్‌లో తొలిసారి జిల్లాస్థాయి సమావేశం నిర్వహించామని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఓబుల నాయుడు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంటరానితనం పలు సామాజిక తరగతుల జీవన విధానాన్ని, స్వేచ్ఛను దెబ్బతీస్తోందని, అంటరానితనం, వివక్షను రూపుమాపడానికి జిల్లా అధికారులు, పోలీసులు, కమిటీ సభ్యులు కృషి చేయాలని, ప్రజల్లో చైతన్యం పెంచాలని చెప్పారు. పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 157 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదవగా వాటి పురోగతి, బాధితులకు జరిగిన న్యాయం, ప్రభుత్వం నుంచి అందిన పరిహారం, కేసుల దర్యాప్తు తదితర అంశాలపై సమీక్షించారు. కొన్ని కేసుల నివేదికలను తన కార్యాలయానికి పంపాలని సూచించారు. జిల్లాలో వినూత్నంగా నవోదయం, పల్లెనిద్ర, బడినిద్ర, గ్రామోదయం, నగరోదయం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఆయా సామాజిక వర్గాల ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులను వాస్తవ పరిస్థితులు కనుగుణంగా నమోదు చేసి, బాధితులకు మేలు చేయడంతో పాటు ప్రభుత్వ పరిహారం అందేలా చూడాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పోలీసులు, సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ శివశంకర్

అమృతమయిని అభినందిస్తున్న మహంతి తదితరులు

జాతీయ స్థాయి పోటీలకు ఎఎంజి విద్యార్థిని

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈనెల 6-9 తేదీల్లో నిర్వహించే 66వ జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలకు ఎఎంజి విద్యార్థిని అమృతమయి ఎంపికైనట్లు సంస్థ డైరెక్టర్ కె.మహంతి గురువారం తెలిపారు. అండర్-19 కేటగిరిలో 8వ తరగతికి చెందిన అమృతమయి ఎంపికైనట్లు చెప్పారు. అమృతమయి గతంలో గతంలో రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో గుంటూరు జిల్లా తరుపున పాల్గొని రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. అమృతమయిని సిఇఒ మణి, హెచ్‌ఎం కృపాదానం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్పత్తులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

స్టాల్‌ను సందర్శించి పదార్థాలను కొనుగోలు చేసిన పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి అన్నారు. ప్రకృతి పంట ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలను కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రపంచంలో ఎటు చూసినా కల్తీ పెరిగి ఏమి తినాలన్నా ప్రజలు భయపడుతున్నారని చెప్పారు. పంటలపై రసాయనక పురుగు మందులు చల్లడం వాటిని తిన్నవారి ఆరోగ్యానికి చేటు వస్తోందని, ఈ పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలను ఆహార ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రకృతి వ్యవసాయ విభాగం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా స్టాల్‌లో ఉంచిన ఉత్పత్తులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి టిడిపి సాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన పొన్న వెంకటస్వామి (55) అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఆయన మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ రూ.5 వేలు, టిడిపి మండల కోర్‌కమిటీ సభ్యులు వెన్న సీతారామరెడ్డి రూ.15లను సమకూర్చారు. ఈ మొత్తాన్ని కలిపి వెంకటస్వామి కుటుంబానికి సీతారామరెడ్డి, ఇతర నాయకులు గురువారం అందించారు.

తహశీల్దార్ నగేష్‌కు ఫిర్యాదు చేస్తున్న అఖిల పక్షం నాయకులు

భూసేకరణలో అవకతవకలపై ధర్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణలో భారీ అవకతవకలు జరిగాయని దీనిపై విచారణ చేపట్టాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో, కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన 'స్వంచ్ఛాధ్ర-స్వచ్ఛభారత్' కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి మున్సిపాలిటీలో చేపడుతున్న మురుగునీరు/వర్షపు నీటిని శుద్ధిచేసే ప్లాంట్ కోసం సేకరిస్తున్న భూమికి సంబంధించి భారీ అవకతవకలు జరిగాయని అన్నారు. ఈ మేరకు తమ వద్ద ఉన్న ఆధారాలను తహశీల్దార్ కె.నగేష్‌కు ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కె.వెంకట సాంబశివరావు, బి.వెంకట అప్పారావు, డి.జ్ఞాన్‌రాజ్‌పాల్, డి.శ్రీనివాసరావు, జె.విజయ్‌కుమార్, పి.మహేష్, యిర్మియా, ఎం.శ్రీనివాసరావు, దేవానంద్, ఆర్.సుమన్ కుమార్ పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధితో తాగునీటి సమస్య దూరం

పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నరసరావుపేట

10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శేషమ్మ చెరువుకు మరమ్మతులు చేసి అభివృద్ధి చేస్తే మండల కేంద్రమైన రొంపిచర్లలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రొంపిచర్లలో గురువారం పర్యటించిన ఎమ్మెల్యే రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పడమటిపాలెంలోని శేషమ్మ చెరువులో రూ.8 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు, బొడ్రాయిసెంటర్లోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి ఆలయం ఎదుట రూ.2 కోట్లతో నిర్మించే టిటిడి కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి అవసరాల కోసం నిర్మించిన రెండు రక్షిత నీటి ట్యాంకుల వల్ల ఉపయోగం లేకుండా పోయిందని, అందుకే శేషమ్మ చెరువును బాగుచేయించి సాగర్ కెనాల్ నుండి చెరువులోకి నీరొచ్చేలా చేస్తామని చెప్పారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేసి పైప్ లైన్ల ద్వారా గ్రామంలో ఇంటింటికి తాగునీరు సరఫరా చేస్తామన్నారు. ఇందుకుగాను రూ.7.90 కోట్లు కేటాయించామని, తొలివిడత రూ.4.3 కోట్లు, రెండో విడతలో రూ.3.6 కోట్లు మంజూరవుతాయని వివరించారు. కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలంలో నిర్మాణ పనులు

త్వరలో ప్రారంభం అవుతాయని చెప్పారు. శ్మశానాల్లో సమస్యలనూ పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గడ్డం వెంకట్రావు, జెడ్‌పిటిసి పి.ఓబుల్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పి.రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ పి.చక్రారెడ్డి, తహశీల్దార్ జి.అంకారావు, ఎంపిడిఒ కె.మ్యాథ్యూబాబు, విఆర్ఒ పి.సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రైతులు, సర్వే సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - రెంటచింతల

రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, వివాదాలకు అవకాశం ఉండదని గురజాల ఆర్డీవో అద్దయ్య అన్నారు. మండలంలోని పసర్లపాడులో 2170 ఎకరాలకు రీ సర్వే చేయాలని అధికారులు నిర్ణయించగా అందులో భాగంగా రైతులతో గురువారం ఆర్‌డిఒ మాట్లాడారు. పొలానికి సంబంధించి దస్తావేజులు, పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకొని సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. వాటికి సంబంధించిన సర్వే రాళ్లను ప్రభుత్వమే అందజేస్తుందని చెప్పారు. రైతులు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజీ, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, మొబైల్ నంబరు తదితర వివరాలను అధికారులకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.పుల్లారావు, డిప్యూటీ ఇన్‌సెప్కర్ ఆఫ్ సర్వేయర్ జయరాజు, మండల సర్వేయర్ సుధాకర్, ఆర్ఐ కాంతారావు, వీఆర్వో రామకృష్ణ, నాసరరెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

బాల్యవివాహాల అనర్థాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి కారెంపూడి

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వివాహాలు చేసినా, ప్రోత్సహించిన వాటి నివారణకు అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అంగన్వాడి, ఆరోగ్య సిబ్బందితో గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల గర్భవతి అయ్యాక తల్లీపిల్లలు అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని, ఇవి దీర్ఘకాలం కొనసాగే ప్రమాదమూ ఉందని చెప్పారు. బాల్య వివాహాల వల్ల అనార్థలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పిఎసి వైద్యాధికారి బత్తుల దుర్గారావు, ఇఒపిఆర్‌డి సత్యప్రసాద్, అంగన్వాడి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఎఐఆర్‌టిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మంగళగిరి

ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ టాటా మ్యాజిక్ యూనియన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పతాకాన్ని జి.నవీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ చంగయ్య మాట్లాడుతూ ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటై యాభై ఏళ్లు అయిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందని అన్నారు. నిరంతరం ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటైన దగ్గర నుండి డ్రైవర్ల సమస్యలపై అనేక పోరాటాలు చేసిందని అన్నారు. గతంలో మోటార్ వాహనాల చట్ట సవరణ వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు జాతీయ సమ్మెలు నిర్వహించిందని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ వాహనాల కార్మికులపై అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు పెంచారని విమర్శించారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరు ద్యోగులుగా ఉన్న అనేకమంది డ్రైవర్లుగా, క్లీనర్లుగా రవాణా రంగాన్ని ఉపాధిగా ఎంచుకున్నారని, ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలే మోటార్ వాహనాలపై పన్నుల భారాలు వేయడం దారుణమని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఇన్సూరెన్స్ ప్రీమియం, రోడ్ టాక్స్, గ్రీన్ టాక్స్, పెనాల్టీలు పెరగడం, నూతన చట్టాలు, బాడుగలు లేక ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక రవాణా కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో మోటారు వాహనాల కార్మికులకు అండగా ఉండి నిరంతరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పోరాటాలు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, యూనియన్ నాయకులు టి ఏడుకొండలు, అబ్దుల్ సత్తార్, రామకృష్ణ, రాము పాల్గొన్నారు.

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ టాటా మ్యాజిక్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎఐఆర్‌టిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-పెదకాకాని

శంకర్ కంటి హాస్పిటల్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పతాకాన్ని కె.గోపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. కార్యక్రమంలో వి.యేసు, టి.నాగయ్య, కె. కిరణ్, టి.శివయ్య, సుబ్బారావు, కె . పూర్ణరెడ్డి, కె.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

రవాణా రంగం నిర్వీర్యం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసిందని సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి జాతీయ రహదారి ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఎఆర్ టి ఎఫ్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా తొమ్మిదేళ్ల కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందన్నారు. దీని వలన రవాణా రంగంలో ఇబ్బందులు ఎదుర్కొని మోటార్ వాహనదారులు వాహనాలను రోడ్డుపై నడిపే పరిస్థితి లేదన్నారు. లారీలు, ఆటోలు,ట్రక్కులు నడిపే ఓనర్లు, డ్రైవర్ల కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి దాపురించిందన్నారు. కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం మార్చివేసి కార్మికుల పొట్ట కొట్టేందుకు చట్టాలు చేయడం దుర్మార్గమన్నారు. ఆటోడ్రైవర్లు రోడ్డు పైకి వెళితే టాక్స్‌ల రూపంలో భరణి ఎదు ర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు,రైతు నాయకులు ఎ.రంగారావు, ఆటో డ్రైవర్లు బి.శంకరరావు, కె.సుబ్బారావు,సాంబయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లి జాతీయ రహదారి ఆటో స్టాండ్ వద్ద..

చిన్నారులకు పాఠశాల సంసిద్ధత

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడి పరిధిలోని చిన్నారులకు పాఠశాల సంసిద్ధత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రాజెక్టు అధికారిణి మనోరంజని మాట్లాడుతూ పాఠశాలకు సంసిద్ధతగా ఉన్న అంగన్వాడి చిన్నారుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంగన్వాడీలో నేర్చుకున్న అన్ని రకాల కార్యక్రమాలపై ఆమె వివరించారు. అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ సుజాత, సిడిపిఓ వెంకటరమణ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ డి శారద

పెదనందిపాడులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెదనందిపాడు

శారద సొసైటీ ఆధ్వర్యంలో పెదనందిపాడు శివాలయం పక్కన ఉన్న గీతా మందిరంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీనియర్ వైద్యురాలు డాక్టర్ డి.శారద మాట్లాడుతూ వ్యాధి రహిత, వ్యాధి నివారణ ధ్యేయంగా వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించడానికి ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించామన్నారు. శుక్రవారం, శనివారం కూడా ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. పెదనందిపాడు ఆశా వర్కర్లు సేవలందించారు.

ట్రాఫిక్ పోలీసులకు టోపీలు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణానికి చెందిన జెక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి ట్రాఫిక్ పోలీసులకు టోపీలు అందజేశారు. ఎండ వేడిమిని లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల సంరక్ష ణ కోసం తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని ట్రాఫిక్ పోలీస స్టేషన్‌లో సిఐ బ్రహ్మయ్య ద్వారా టోపీలు అందజేసినట్లు ప్రభాకరరెడ్డి తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-పెదకాకాని

విద్యుత్ లైన్ల మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం విద్యుత సరఫరా నిలిపివేయనున్నట్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి హెచ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొప్పురావూరు, నంబూరు రైల్వే స్టేషన్, టోల్గేట్, నాగార్జున యూనివర్సిటీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని,వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

పుస్తక పఠనంతో మేధో సంపత్తి

ప్రజాశక్తి - తాడికొండ

పుస్తక పఠనంతో మేధో సంపత్తి పెరుగుతుందని రైతు సంఘం కార్యదర్శి చింతల భాస్కరరావు అన్నారు. గురువారం తాడికొండ గ్రంథాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాలొన్నారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, తదితర మేధావులు పుస్తక పఠనం ద్వారానే పైకి వచ్చారన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ విజ్ఞాన శిబిరాల ద్వారా విద్యార్థులే కాకండా పెద్దలు కూడా పుస్తక పఠనంపై ఆసక్తి చూపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ప్రాముఖ్యతను గుర్తించండి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మాట్లాడుతున్న ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు మోహనరావు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, గ్రంథాలు, గ్రంథాలయాల ప్రాధాన్యతను మరవకూడదని, ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహన రావు విజ్ఞప్తి చేశారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహ కురాలు పి.సుభాషిని అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. మోహనరావు మాట్లాడుతూ ఆటలు, యోగ, ధ్యానం, నీతికథలు, చిత్రలేఖనం, సృజనాత్మక కృత్యాలు, నిర్వహించడం వలన విద్యా ర్థుల్లో మానసిక ప్రశాంతత, ఉల్లాసం , ఉత్సాహం, సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. సుభాషిణి మాట్లాడుతూ జూన్ 11 వరకు నిర్వహించనున్న ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులం దరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జి.రమేష్, రామస్వామి, మంజుల పాల్గొన్నారు.

పెదనందిపాడులో ఈదురుగాలుల బీభత్సం

● పిడుగుపాటుకు గేదె మృతి ● విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు ● కల్లాల్లో రైతులకు ఇబ్బంది

ప్రజాశక్తి-పెదనందిపాడు

నాగులపాడు-బాపట్ల రోడ్డులో విరిగిపడ్డ చెట్టు, వరగానిలో పిడుగు పడి మృతి చెందిన గేదె

మండలంలోబీభత్సమైన ఈదురు గాలులతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గురువారం మధ్యాహ్నం రెండు, మూడు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో, భారీ ఈదురు గాలులు వీచాయి, ఈదురు గాలుల ధాటికి నాగులపాడు-బాపట్ల రోడ్డులో చెట్లు విరిగిపోయాయి. ఆరు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. మండలం మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వరగానిలో పిడుగుపడి బొడ్డు చినబాబు సన్నాఫ్ పెదవీరయ్య కు చెందిన గేదె మృతి చెందింది. మిర్చి కల్లాల్లోని రైతులు ఇబ్బంది పడ్డారు.

పోస్టల్ రమేష్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి హెడ్ పోస్టాఫీసులో పోస్టల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గట్టెం రమేష్ ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హెడ్ పోస్టాఫీసు ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. పోస్టుమాస్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సర్కిల్ సెక్రటరీ బి.శ్రీధర్, గుంటూరు డివిజనల్ సెక్రటరీ ఎం.రామకృష్ణ, ఎ.ఎస్.పి. బి.శ్రీనివాసరావు, వెంకటప్పయ్య, మంగళగిరి బ్రాంచ్ సెక్రటరీ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రమేష్ 40 సంవత్సరాల క్రితం గ్రామీణ డాక్ సేవక్ గా చేరి 16 ఏళ్ల పనిచేసి ఆ తర్వాత పోస్టల్ డిపార్టుమెంట్ లో రెండున్నర దశాబ్దాలపాటు సమర్థవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారని కొనియాడారు. రమేష్ భావిజీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ సభకు రమేష్ తోపాటు చదువుకున్న సీకేహైస్కూల్ 1979 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల మిత్రబృందం విచ్చేశారు. ఈ సందర్భంగా రమేష్ దంపతులకు పోస్టల్ డిపార్టుమెంటు సిబ్బంది, బంధుమిత్రులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

రమేష్ దంపతులను సత్కరిస్తున్న పోస్టల్ సిబ్బంది తదితరులు

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లాలో పనిచేస్తున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరుకు జిల్లా, గూడూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న సీనియర్ ఎపిపి ఎస్ఎస్ సుకుమార్‌ను గుంటూరు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. గుంటూరు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న కె.కళావతిని ఒంగోలు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బదిలీ చేశారు. తెనాలి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న కె.శివలీల గుంటూరు ఎక్సైజ్ కోర్టుకు బదిలీ అయ్యారు. చిలకలూరిపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న ఏ.ఆర్. పవన్ కుమార్‌ను తెనాలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. బాపట్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, పొన్నూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జిగా పనిచేస్తున్న సి.హెచ్.పద్మను చీరాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేస్తూ, పరుచూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌ఛార్జిగా నియమించారు. సత్తెనపల్లి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న పి.మురళీకృష్ణను గుంటూరు 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లో రావాలని పేర్కొన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థికి పిహెచ్‌డి

పిహెచ్‌డి పట్టా అందజేస్తున్న వీసీ

ప్రజాశక్తి-గుంటూరు :వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజినీరింగ్ విభాగంలోని, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ విభాగం విద్యార్థి కుంచెల బాలక్రిష్ణారెడ్డికి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. 'ఎక్స్‌పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ వెల్డ్ బీడ్ జామెట్రీ అండ్ ప్రాసెస్ ఆప్టిమైజేషన్ ఇన్ రోబోట్-అసిస్టెడ్ వైర్ ఆర్క్ అడిటివ్ మ్యానుఫాక్చరింగ్' అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్ యూనివర్సిటీ మెకానికల్ డిపార్ట్‌మెంట్‌లోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గమని సురేష్ గైడ్‌గా వ్యవహరించారన్నారు. బాలకృష్ణారెడ్డిని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు తదితరులు అభినందించారు.

నేడు 'అభిలాష' చిత్రం విడుదల

తెనాలికి చెందిన ప్రతినాయకుడు వెంకట్ అభినందన సభ

ప్రజాశక్తి-తెనాలి

చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దిలీప్‌రాజా, సుధాకర్ తదితరులు

కళారంగంలో తన దైన ముద్రవేసుకున్న తెనాలి ప్రాంతానికి చెందిన పది మంది నటీనటులు వెండితెరకు పరిచయం కావటం ఈ ప్రాంతానికే గర్వ కారణమని దర్శకులు దిలీప్ రాజా అన్నారు. పట్టణానికి చెందిన బెల్లంకొండ వెంకట్ సినిమాలో ప్రతి నాయకుడు పాత్ర పోషించిన నేపథ్యంలో ఆయన అభినందన సభ గురువారం స్థానిక నందులపేట కవిరాజా పార్కులో మా ఏపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దిలీప్‌రాజా మాట్లాడుతూ అభిలాష చిత్రంలో తెనాలి ప్రాంతానికి చెందిన పది మంది నటించారన్నారు. చిత్రం శుక్రవారం విడుదల అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు స్థానిక సంఘమేశ్వర థియేటర్‌లో చిత్రంలో నటించిన వారి కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, వ్యాపారులు, వివిధ పార్టీల నాయకుల కోసం ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. తెనాలి నటీనటులను ప్రోత్సహించేందుకు మాఏపి ఆధ్వర్యంలో ప్రదర్శన జరుగుతుందన్నారు. చిత్ర నిర్మాత నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ చిత్ర నిర్మాణంలో ఊహించిన పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. దర్శకులు దిలీప్‌రాజాను అభినందించారు. హ్యాపి హాస్పిటల్ అధినేత డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ ఒకే సినిమాలో పది మంది తెనాలి వాసులు నటించటం సంతోషమన్నారు. ఈ సందర్భంగా బెల్లంకొండ వెంకట్‌తోపాటు ఐనాల మల్లేశ్వరరావు, చార్లీ, సోమేష్, తులసి, జయలక్ష్మిని సత్కరించారు. చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిలటరీ ప్రసాద్, పి.సురేష్‌బాబు, డి.కృష్ణారావు, కె.మధు పాల్గొన్నారు.

బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

స్పెషల్ డ్రైవ్ జెండా ఊపి ప్రారంభిస్తున్న డిఆర్ఒ

జిల్లాలో బాలకార్మికుల నిర్మూలనకు జూన్ 01 నుండి 30వ తేదీ వరకూ జరిగే ప్రత్యేక డ్రైవ్‌ను గురువారం జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్‌రావు కలెక్టరేట్ నుంచి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఆర్ఒ మాట్లాడుతూ బాల కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవగాహన, పునరావాసం కల్పించటం ద్వారా జిల్లాను బాల కార్మికుల రహిత జిల్లాగా చేయటానికి కృషి చేయాలని పేర్కొన్నారు. నెల రోజుల డ్రైవ్ జిల్లా స్త్రీ, శిశు అభివద్ధి సంస్థ, లేబర్ డిపార్ట్‌మెంట్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, పోలీస్ డిపార్ట్ మెంట్, ఫ్యాక్టరీస్ డిపార్ట్ మెంట్, చైల్డ్‌లైన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తారని, స్త్రీ, శిశుసంక్షేమ, సాధికారిత అధికారి మనోరంజని నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని తెలియపరిచారు. కార్యక్రమంలో బి. మనోరంజని, డిప్యూటీ కమీషనర్ అఫ్ లేబర్ శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ఏ. శ్రావణ్‌బాబు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ దేవసేన, జిల్లా బాలల పరిరక్షణ అధికారి టి. దుర్గాభవాని, క్రాఫ్ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ పి. ఫ్రాన్సిస్ చినతంబి, బచ్ పన్ బచావో ఆందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతిరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్ షకీల తదితరులు పాల్గొన్నారు. గురువారం డ్రైవ్‌లో ఆరుగురు బాల కార్మికులను గుర్తించి ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచారు.

క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి

మలేరియా నివారణా మసోత్సవాల ర్యాలీలో జిల్లా వైద్యాధికారి

ప్రజాశక్తి - నరసరావుపేట

అవగాహన కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, వైద్య సిబ్బంది

క్షేత్ర స్థాయిలో మలేరియా నివారణకు అవగాహన కల్పించాలని పల్నాడు జిల్లా ఇంఛార్జి వైద్య అరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె పద్మావతి తెలిపారు. గురువారం నరసరావుపేటలో మలేరియా అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. ప్రతి ఏడాది జూన్ నెలను మలేరియా మాసంగా ప్రకటించిన నేపథ్యంలో జూన్ 1నుండి 30 వ తేదీ వరకు పల్నాడు జిల్లాలో మలేరియా మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు డాక్టర్ కె.పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పల్నాడు రోడ్డులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి పల్నాడు రోడ్డు వరకు మలేరియా నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లాలో ప్రతి ఇంట ఉన్న జ్వర అనుమానితుల నుంచి రక్త నమూనాల సేకరించి పరీక్షలు నిర్వహించాలని, మలేరియా సోకినట్లు నిర్దారణ అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది చికిత్స అందించాలని పద్మావతి తెలిపారు. మసోత్సవాల సందర్భంగా దోమల నివారణకు వ్యక్తిగత, మరియు పరిసరాల శుభ్రత పట్ల ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామ పారిశుద్య కమిటీల ద్వారా పూడికతీత పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు దండోరా లేదా మైకేల ద్వారా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్ ద్వారా దోమల లార్వాలు ఉన్న ప్రదేశాలను గుర్తించి ధ్వంసం చేయాలన్నారు. పాఠశాల పిల్లలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు వ్యాసరచన పోటీలు ఫ్రైడే డ్రైడే ప్రచారం నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్రమాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి గీతాంజలి, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ డి నాగ పద్మజ, జిల్లా మలేరియా అధికారి కె రవీంద్ర రత్నాకర్, పట్టణ మలేరియా సిబ్బంది మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రూప్-1 మెయిన్స్ : జెసి

ప్రజాశక్తి-గుంటూరు

అధికారులతో మాట్లాడుతున్న జెసి రాజకుమారి

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ రేపటి నుంచి 10వ తేదీ వరకూ నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. గురువారం పరీక్ష ఏర్పాట్లపై జెసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలకలూరు, విజ్ఞాన్ నిరులా కాలేజిలో ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకూ పరీక్ష ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

హాస్టల్స్ అభివృద్ధికి సహకరించండి

జ్యూవెలరీ షాపుల ప్రతినిధులతో జెసి సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, డిజేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ల వసతి గృహాలను ఆధునీకరించి విద్యార్థులకు చక్కని వసతి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సంకల్పించారు. దీనిలో భాగంగా హాస్టల్స్‌లో సౌకర్యాల కల్పనకు సహకరించాలని నగర ప్రముఖులను జెసి రాజకుమారి కోరారు. గురవారం నగరంలోని ప్రముఖ జ్యూవెలరీ షాపుల వారితో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, డిజేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్‌కు చెందిన 75 వసతి గృహాలలో సౌకర్యాలు కల్పన, మరమ్మతుల నిర్వహణకు సమకూర్చాల్సిన సుమారు రూ.6.23 కోట్ల నిధుల సేకరణకు , త్వరితగతిన పనులు పనులు పూర్తి చేయటానికి లలితా, జోస్‌అలుకాస్, ఖజానా, కళ్యాణ్, జాయ్ అలుకాస్, మలబార్ గోల్డ్, జి ఆర్ టి, బాంబే జ్యూవెలరీ వంటి వివిధ గోల్డ్ షాపులకు చెందిన ప్రతినిధులతో చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అందరూ చాలా సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతామని తెలియజేశారు. పూర్తి వివరములతో మరొక మారు నిర్వహించే సమావేశానికి హాజరవుతామన్నారు. సమావేశంలో డి.ఆర్.ఓ చంద్రశేఖర్‌రావు, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి రాజకుమారి

పిచ్చి మొక్కలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-తాడేపల్లి

నివాస ప్రాంతాల్లో కొండచిలువ సంచారంపై ప్రజాశక్తి గురువారం ప్రచురించిన కథనంపై అటవీ శాఖ, మున్సిపల్ సిబ్బంది స్పందించారు. కొండచిలువ సంచరి ంచే ప్రాంతంలో పిచ్చిచెట్లు తొలగించారు. అక్కడున్న చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగిస్తామని హామీనిచ్చారు. మంగళగిరి అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని పరిశీలించి, విచారణ జరిపారు. స్నేక్ క్యాచర్స్ కూడా వచ్చారు. కొండచిలువ కనిపిస్తే తమకు వెంటనే సమాచారం అందించాలని, చంపొద్దని, తాము తీసుకెళ్లి అటవీ ప్రాంతంలో వదిలేస్తామని స్థానికులకు చెప్పారు.